జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | 2 | మార్చి | 2025 ◆ పేజీలు : 3

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసి పూజలు



*భద్రాచలం, మార్చి 1 (ప్రజాజ్యోతి ):*

–భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారి ఉత్సవమూర్తులకు శనివారం అర్చకులు స్వర్ణతులసి పూజలు జరిపారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.




### గిరిజన విద్యార్థులు చదువుతో పాటు...

# ఆరోగ్యం పై దృష్టి సారించాలి...

### -ఐటీడీఏ పీవో రాహుల్

*భద్రాచలం, మార్చి 1 (ప్రజాజ్యోతి ):*

గిరిజన విద్యార్థుల చక్కటి చదువు, మెనూ ప్రకారం భోజనంతో పాటు వారి వ్యక్తిగత ఆరోగ్యంపై సంబంధిత పాఠశాలల హెచ్‌ఎంలు, వార్డెన్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. శనివారం పట్టణంలోని బీఈడీ కళాశాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని హెచ్‌ఎం, వార్డెన్, ఏఎన్ఎంలతో వృత్యంతర శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఏఎన్ఎంలు 24 గంటలూ పనిచేస్తున్న చోటే ఉంటూ పిల్లల ఆరోగ్య స్థితిగతులను గమనిస్తుండాలని, అనారోగ్యానికి గురైతే వైద్యపరీక్షలు చేయిస్తూ వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. అనారోగ్యంతో బాధపడే విద్యార్థులను దగ్గరలోని పీహెచ్సీకి తీసుకువెళ్లి వైద్యం చేయించాలని, అనారోగ్యం తీవ్రంగా ఉంటే ఏరియా ఆసుపత్రికి తరలించాలని, ఆ విషయాన్ని హెచ్‌ఎం ద్వారా అధికారుల దృష్టికి తేవాలన్నారు. మీ పరిధిలో పీహెచ్సీల్లోని వైద్యులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, హెచ్ఐవోలతో కోఆర్డినేట్ గా ఉంటూ ప్రతినెలా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయించాలన్నారు. బాలికలకు అవసరమైన వైద్యపరీక్షలు మహిళా వైద్యులచే చేయించాలని, సిక్ రూంలో తగినంత గాలి, వెలుతురు ఉండేలా చూడాలన్నారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు వ్యక్తిగత శుభ్రత పాటించేలా చూడాలని, సమయానుకూలంగా మెనూ ప్రకారం ఆహారం తీసుకునేలా గమనిస్తుండాలన్నారు. ప్రతి విద్యార్థికి చదువుతో పాటు వ్యక్తిగత శుభ్రత, ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చూసే బాధ్యత హెచ్‌ఎం, వార్డెన్లపై ఉందని, విధుల్లో అలసత్వం వహిస్తే శాఖా పరమైన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ డీడీ మణెమ్మ, విజయలక్ష్మి , ఏసీఎంవో రమణయ్య, బీఈడీ కళాశాల

మిగతా 2 లో...

## ఇల్లందు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్



*ఇల్లందు, మార్చి 1, ప్రజాజ్యోతి:*

సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వరరావు శనివారం ఇల్లందు ఏరియాలోని జెకె–5, కోయగూడెం, సిహెచ్పిలలో పర్యటించారు. పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుచున్న పనులను పరిశీలించారు. రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జియం కృష్ణయ్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (పి.పి) మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధిగమించాలని, బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎటువంటి ఆటంకాలు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలన్నారు. ఉపరితల గనుల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని, సంస్థ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జియం ఎన్విరాన్మెంట్ సైదులు, జియం (ఎస్టేట్) రాధాకృష్ణ, ఎస్ఓటూ జియం రామస్వామి, కెఓసిపిఓ గోవింద రావు, జెకె ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ. కృష్ణ మోహన్ రావు, మేనేజర్లు పూర్ణచందర్, సౌరభ్ సుమన్, క్యాలిటీ మేనేజర్ కె. రామదాస్, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## అతివేగం ప్రాణానికి ప్రమాదం

### వాహనాల తనిఖీలలో సీఐ ఆర్. వెంకటేశ్వర్లు




*కొత్తగూడెం క్రైమ్, మార్చి 01, ప్రజాజ్యోతి :*

అతివేగం అమూల్యమైన ప్రాణానికే ప్రమాదం అని మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై పోలీస్ శాఖ కఠినమైన చర్యలు తీసుకుంటుందని లక్ష్మీదేవిపల్లి సిఐ ఆర్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం పరిధిలోని హేమచంద్రాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఎదురుగడ్డ ప్రాంతంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీలను చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజల ప్రాణాల కోసం పోలీస్ శాఖ అనేక రకాలుగా చర్యలు చేపడుతున్నప్పటికీ కొందరు నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతున్నారని అంతే కాకుండా వారి ప్రాణాలతో పాటు ఇతర ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై పోలీస్ శాఖ దృష్టిసారించి

మిగతా 2 లో...

## పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే

*ఇల్లందు, మార్చి 1, ప్రజాజ్యోతి:*



ఇల్లందు నియోజకవర్గంలోని ముస్లిం సోదర, సోదరీమణులకు శనివారం మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో నిష్టగా అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారన్నారు. అల్లా రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని, ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతోకొంత దాన ధర్మాలు చేస్తారని, సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం ఎంత సంతోషంగా ఉంటుందని పేర్కొన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# గిరిజన విద్యార్థుల చదువుతో పాటు ఆరోగ్యంపై దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి...)

ప్రిన్సిపాల్ వీరూనాయక్, హెల్త్ కమాండ్ సెంటర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ డీఎంహెచ్ఐవో చైతన్య, ఏటీడీవోలు జహీరుద్దీన్, చంద్రమోహన్, రాధమ్మ, హెచ్ఎం, వార్డెన్లు, పీహెచ్సీ వైద్యులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## చదువులో వెనుకబడుతున్న పిల్లలకు స్టడీ అవర్స్ నిర్వహించాలి: ఐటీడీఏ పీవో

పదవతరగతి పరీక్షలు దగ్గరపడుతున్నందున చదువులో వెనుకబడుతున్న గిరిజన విద్యార్థులకు ఉదయం, రాత్రి వేళల్లో స్టడీఅవర్స్ నిర్వహించి సబ్జెక్టు టీచర్లతో పాటు హెచ్ఎం, వార్డెన్లు రాత్రి బస అక్కడే చేయాలని, వాటికి సంబంధించి ఫోటోలు తనకు పంపాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. బీఈడీ కళాశాలలో హెచ్ఎం, వార్డెన్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పది పరీక్షలకు సంబంధించి చర్చించారు. స్టడీ అవర్స్లో పిల్లలు హోంవర్కు చేస్తున్నదీ లేనిదీ గమనించాలని, పరీక్షలు అంటే పిల్లల్లో భయంలేకుండా వారికి వైద్యం చెప్పాలని, పరీక్షలు బాగా రాసేలా చూడాలని, మంచి ఉత్తీర్ణతకు శ్రీకారం చుట్టాలని సూచించారు.

# అతివేగం ప్రాణానికి ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి...)

కఠినమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతంలో ప్రధానంగా యువత విచ్చలవిడిగా వాహనాలు నడుపుతూ అనేక ప్రమాదాలకు గురవుతున్నారని సమస్యాత్మక గ్రామాలలో ప్రధాన కూడలిలో పోలీస్ శాఖ నిత్యం తనిఖీలు చేపడుతుందని, వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు వాహనాలకు సంబంధించిన పత్రాలు పూర్తి స్థాయిలో ఉండాలని, వాహనదారుల వద్ద ఉంచాలని తెలిపారు. మైనర్ల చేతికి వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని తప్పనిసరిగా లైసెన్స్ కలిగిన వారి రోడ్ల పైన వాహనాలు నడపాలని కోరారు. మద్యం సేవించి విచ్చలవిడిగా వాహనాలు నడిపే వారిపై పోలీస్ శాఖ దృష్టిసారించి వారిపై చర్యలు తీసుకోవటమే కాకుండా లైసెన్స్ లు కూడా రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ వాహన తనిఖీల్లో లక్ష్మీదేవి పల్లి ఎస్ఐ రమణారెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్చురీ ఫ్రీజర్ బాక్స్ వితరణ




**టేకులపల్లి, మార్చి 01, ప్రజాజ్యోతి:** బోడు గ్రామానికి చెందిన సల్లూరి నర్సయ్య లక్ష్మమ్మ దంపతులు, సల్లూరి కేశవులు జ్ఞాపకార్థానికై బోడు చుట్టుపక్కల ప్రాంతంలో ఎవరైనా మరణించిన యెడల వారిని మార్చురీ ఫ్రీజర్ బాక్స్ లో ఉంచే విధముగా ముందు చుపుగా ఆలోచించి మార్చురీ ఫ్రీజర్ బాక్సును వితరణ చేశారు. ఇట్టి మార్చురీ ఫ్రీజర్ బాక్స్ను వితరణ ఇచ్చిన వారి కుటుంబానికి బోడు, కొప్పురాయి, ఆర్సిపేట, సంపత్ నగర్, లచ్చగూడెం, గంగారం గ్రామాల ప్రజలు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి ఫ్రీజర్ బాక్స్ కావాలనుకున్నవారు. బోడు గ్రామ పంచాయతీ కార్యదర్శిని సంప్రదించాలని వారు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన నివాళులర్పించిన ఎమ్మెల్యేకోరం



**టేకులపల్లి, మార్చి 01, ప్రజాజ్యోతి:** మండలంలోని మద్రాస్తండా గ్రామానికిచెందినమూతి ముత్తేష్ ప్రమాదవశాత్తు గత రాత్రి రోడ్డుప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య వచ్చి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, మృతుడీ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, నాయకులు సర్దార్, రవి, సురేందర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గోశాలకు, అన్నదానానికి భక్తుల వితరణ



**భద్రాచలం, మార్చి 1 (ప్రజాజ్యోతి ):** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో కరీంనగర్ గంగాధర్ మండలం కొండయ్యపల్లికి చెందిన భక్తులు కిషన్, కల్పన దంపతులు గోశాలలో ఒక ఆవును ఏడాది పాటు దత్తత నిమిత్తం రూ.1,00,116లు విరాళంగా అందజేశారు. అదేవిధంగా స్వామివారి అన్నదానానికి మరో రూ.1,00,116లు వితరణగా అందజేశారు. వీటిని ఆలయ అధికారులకు అందించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని పూజలు చేయగా అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియాను కనుమరుగు కానివోద్దు



**ఇల్లందు, మార్చి 1, ప్రజాజ్యోతి:** సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందు ఏరియాను కనుమరుగు కానీయవద్దని ఐఎన్టియుసి ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు కోరారు. శనివారం ఇల్లందు ఏరియాకు వచ్చిన సింగరేణి డైరెక్టర్ పి అండ్ పి కొప్పుల వెంకటేశ్వరరావుకు ఐఎన్టియుసి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇల్లందు ఏరియా జెకె5 ఓసిలో 213 మంది కార్మికులు పని చేస్తున్నారని, యాజమాన్యం 150 మంది కార్మికులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. అదేవిధంగా మార్చి 31 తో జెకె 5 ఓసి బంద్ అవుతుందని వదంతులు రావడంతో కార్మికులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. జెకె 5 ఓసిలో కార్మికులు 50 నుంచి 55 ఏళ్ల వయస్సు గల కార్మికులు పని చేస్తున్నారని, ఇలాంటి పరిస్థితుల వల్ల వారి కొంత ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. జెk5 ఓసిలో సుమారుగా 2, 3 సంవత్సరాలకు సరిపడే బొగ్గు నిక్షేపాలు ఉన్నందున కాలపరిమితి పెంచి, పూసపల్లి ఓసి త్వరితగతిన ప్రారంభించి, కార్మికులను ఇక్కడే సర్దుబాటు చేయాలని కోరారు. అదేవిదంగా ఇల్లందు ఏరియా మనుగడ కోసం స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యకు సైతం వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, తమ యూనియన్ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ సి అండ్ యండితో చర్చించడం జరుగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ఐఎన్టియుసి సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి లను కలిసి ఇల్లందు ఏరియా మనుగడ కాపాడతామని స్పష్టం చేశారు. జెకె5 ఓసి విషయంలో కార్మికులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి అండగా ఐఎన్టియుసి ఉంటుందని తెలిపారు. డైరెక్టర్ పి అండ్ పి కొప్పుల వెంకటేశ్వర్లు, ఏరియా జియం వీసం కృష్ణయ్యలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు బాబురావు, రాము, ఆనంద్, రాజన్న, బొల్లొద్దుల ప్రభాకర్, కొచ్చర్ల ప్రభాకర్, పోతునూరి మాధవరావు, పాలెపు సత్యనారాయణ, లక్ష్మణ్, నిమ్మల సత్యనారాయణ పాల్గొన్నారు.

# దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి, మార్చి 01, ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలో సులానగర్ గ్రామంలో సోమవారం జరిగిన దశదినకర్మకు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య హాజరయ్యారు. ఇటీవల రోడు ప్రమాదంలో సులానగర్ మాజీ సర్పంచ్ బుజ్జి కొడుకు అశోక్ మృతి చెందారు. అతని దశదినకర్మ వారి నివాసంలో నిర్వహించగా ఎమ్మెల్యే హాజరై అశోక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి కోరం లక్ష్మి, జిల్లా నాయకులు కోరం సురేందర్, కోయగూడెం మాజీ సర్పంచ్ కోరం ఉమా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య దేవనాయక్, మండల నాయకులు ఈది గణేష్, పోశాలు, రెడ్యానాయక్, వసంతరావు, ఉండేటి ప్రసాద్, ఉదయ్, బొడ్డు అశోక్, సరోజిని, నరసయ్య, భానోత్ రవి, భూక్య సర్దార్, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎన్టియుసి యూనియన్, మిత్రపక్షాల క్యాలెండర్ ఆవిష్కరణ



**బూర్గంపహాడ్, మార్చి 1, (ప్రజా జ్యోతి ):** భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోని సారపాకలో ఐటిసికాగితపు పరిశ్రమ గుర్తింపు కార్మిక సంఘం టిఎన్టియుసి యూనియన్ మిత్రపక్షాల క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఐటిసి యూనిట్ హెడ్ శైలేంద్ర సింగ్, టిఎన్టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ జియం శ్యామ్ కిరణ్, చీఫ్ వెల్ఫేర్ ఆఫీసర్ రామారావు, ఎస్టేట్ మేనేజర్ చెంగల్ రావు, హెచ్ఆర్ మేనేజర్లు చాంద్ బాషా, మురళి, సౌరవ్ ముఖర్జీ, రామకృష్ణ, టిఎన్టియుసి మిత్రపక్షాల చైర్మన్ గల్ల నాగభూషయ్య, అధ్యక్షులు కనకమేడల హరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గాదె రామకోటి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కరి రాజేంద్ర ప్రసాద్, సెక్రెటరీ జనరల్ ముక్కు జీవన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, మిత్రపక్షాల నాయకులు, వివిధ కమిటీల సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు

## డ్రైనేజీలను దాటి దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు – సీఐ తాటిపాముల సురేష్



**టేకులపల్లి, మార్చి 01, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండల కేంద్రంలోని బోడు ఎక్స్ రోడ్ నందు డ్రైనేజీలు దాటించి దుకాణాలు నిర్వహిస్తూ ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తున్నారని టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్ ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దుకాణదారులకు తెలిపారు. కోయగూడెం ఓసీ నుంచి భారీ వాహనాలు తిరిగే ప్రదేశం, జనాభా అధికంగా సంచరించే ప్రదేశం, దుకాణాల ఎదురు వాహనాలు నిలవడానికి స్థలం లేకపోవడం వల్ల వాహనాల రోడ్లపై పెట్టడం వల్ల ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుందని దుకాణదారులకు పోలీసులు పలుమార్లు ట్రాఫిక్ అంతరాయం కలిగించొద్దని తెలిపారు. అయినా దుకాణదారులలో ఎటువంటి మార్పు రాకపోగా యధావిధిగా దుకాణాల నిర్వహిస్తుండడం వల్ల ట్రాఫిక్కు అంతరాయం కలుగుతుందని రంగంలోకి టేకులపల్లి సిఐ దిగి ఎట్టి పరిస్థితుల్లోనూ దుకాణాలను డ్రైనేజ్ కి అవతల బాగానే నిర్వహించాలని దుకాణ యజమానియాలకు తెలిపారు. ఎవరైనా డ్రైనేజ్ కి ఇవతలగా దుకాణాలు నిర్వహిస్తే అట్టి దుకాణ యజమాని పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

# ఉపాధి హామీ పథకం

*పాల్వంచ,మార్చి 01 (ప్రజా జ్యోతి )*



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2023–24ఆర్థికసంవత్సరంపనులకుసంబంధించి 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక (ఇన్ హౌస్) ను మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుంది,దీనికి ప్రిసైడింగ్ అధికారి అదనపు డి ఆర్ డి ఓ ఎన్ రవి గారు మాట్లాడుతూ పనులు నిర్వహించేటప్పుడు మస్టర్ నందు ఆదివారాలు ప్రత్యేకించి గీత పెట్టాలని,పండగ రోజులలో పనిచేసినట్లయితే నోట్ క్యాం ఫోటో తీసి భద్రపరచాలని సిబ్బందిని ఆదేశించడం జరిగింది,రిజిస్టర్లు సక్రమంగానిర్వహించనిసిబ్బందినిమందలించి ఫైన్ రాయటం జరిగింది. మొక్కలకు సంరక్షణ సంబంధించి పేమెంట్లు చేస్తూ చనిపోయిన మొక్కల స్థానంలో ఎప్పటికప్పుడు కొత్త మొక్కలు నాటాలనితెలిపారు.వ్యక్తిగతపనులకుఅంచనాలు రూపొందించేటప్పుడు అందుకు సంబంధించిన డాక్యుమెంట్స్ పూర్తి స్థాయిలోతీసుకొనిమాత్రమేచేయాలని సూచించారు,డిపార్ట్మెంట్ వారిగా సామాజిక తనిఖీ బృందం వారికి రికార్డులు ఇచ్చిన వివరాలు.

1. ఉపాధి హామీ పథకం ద్వారా 779 పనులు 735.44 లక్షల రూపాయలు. ఇందుకు సంబంధించి న రికార్డు మొత్తం సామాజిక తనిఖీ బృందం గారికి ఇవ్వడం జరిగింది.
2. అటవీ శాఖ ద్వారా నిర్వహించిన పనులు 4 అందుకు రూ. 22.45లక్షల రూపాయల రికార్డు ఇవ్వవలసి ఉండగా 2పనులకు 11లక్షలవిలువైన రికార్డు ఇవ్వడం జరిగింది.
3. పంచాయతీరాజు శాఖ ద్వారా నిర్వహించిన పనులు 77 రూపాయలు 251.91 లక్షలు ఇందుకు సంబంధించిన రికార్డు ఇవ్వలేదు
4. మన ఊరు మనబడి కార్యక్రమం కింద నిర్వహించిన పనులు 10 రూ. 27.08 లక్షలు ఇందుకు సంబంధించిన రికార్డులు ఇవ్వలేదు

ఈ కార్యక్రమంలో సామాజిక తనిఖీ స్టేట్ మానిటరింగ్ అధికారి (స్టమ్ ) సాయిరాం, ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి, అంబుడ్స్ పర్సన్ – నాగ ప్రకాష్, విజిలెన్స్ అధికారులు రమణ, అనూష క్వాలిటీ కంట్రోల్ అధికారి – అనిల్ కుమార్, స్రప్ చెన్నకేశవులు, ఏపీవో పోరండ్ల రంగా, ఈసీ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## లైనమన్ కొరత అవస్థలు పడుతున్న రైతులు

*పాల్వంచ,మార్చి 01(ప్రజా జ్యోతి ):*

పాల్వంచ మండలం జగన్నాధపురం మరియు పాండురంగాపురం గ్రామాలకు లైన్మెన్లు నియమించాలని విద్యుత్ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది,లైన్మెన్ లేకపోవడం వల్ల చెట్ల కొమ్మలు తగిలి కరెంట్ ట్రిప్ అయిపోతుంది దీనివలన సింగిల్ ఫేస్కరెంటు ఇవ్వటంవల్లమోటర్లునడవటంలేదు త్రాగునీరుకిప్రజలు ఇబ్బందులు పడుతున్నారు, అందువలన పూర్తిస్థాయి లైన్మెన్ ఇవ్వాలని అధికారులను కోరడమైనది,ఈ కార్యక్రమానికి పాల్వంచ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కొండం వెంకన్న, మాజీ జడ్పీ చైర్పర్సన్ బరపాటి వాసుదేవరావు,ధర్మపురి ప్రసాద్,బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఆళ్ల నరసింహారావు కు ఘన నివాళి అర్పించిన

### ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

*పాల్వంచ, మార్చి 01(ప్రజా జ్యోతి ):*



శనివారం పాత పాల్వంచ జ్యోతి నగర్ లో కామ్రేడ్ ఆళ్ల నరసింహారావు మృత దేహాన్ని సిపిఐ రాష్టకార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మృత దేహంపైఎర్రజెండాకప్పిపూలమాలలువేసి ఘన నివాళి అర్పించారు నరసింహారావు భార్య శశికళ కొడుకు కుటుంబ సభ్యులను పరమర్శించి ఓదార్చారు అయన మరణం పట్ల శాంతి కలగాలని అన్నారు గ్రంథాలయంలో ఉద్యోగం చేస్తూ రిటైర్డ్ అయ్యేంతవరకు కూడా ప్రజలకు అనేక సేవలు చేశారని కూనంనేని గుర్తు చేశారు ఆళ్ల నరసింహారావు మృతి చెందాడంపట్లపార్టీకితీరనిలోటని అన్నారు మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించినవారిలో,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం,సిపిఐ పట్టణం మండల కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు వీసంశెట్టి పూర్ణచందర్రావు బండి నాగేశ్వరావు ఉప్పు శెట్టి రాహుల్ కొమ్మవరపు ఆదాము,ఇట్టి వెంకట్రావు,శనగరపు శ్రీనివాస్నరహరినాగేశ్వరరావు మద్దినేని నాగమణి మద్దినేని నవీన్ టీడీపీ రాష్ట్ర నాయకులు నల్ల మల్ల వేణు, చేకూరి బాబూరావు ముత్యాలరమణమూర్తి సతీష్కుమార్,బెల్లం పద్మ సిపిఎం జిల్లా నాయకులు కొండపల్లి శ్రీధర్ తదితరులు సంతాప తెలిపారు

## పరిసరాల పరిశుభ్రతతో వ్యాధుల దూరం

### జ్వరలక్షణాలు కనిపిస్తే ప్రభుత్వ ఆసుపత్రికి రండి....
### వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రాందాస్




*అశ్వారావు పేట, మార్చి 01,ప్రజాజ్యోతి:*

గ్రామాలలోని ప్రజలు జ్వరలక్షణాలు కనబడితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులకు దూరంగా ఉండొచ్చని వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాందాస్ అన్నారు. శనివారం వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని మారుమూల అటవీ ప్రాంత గ్రామమైన మొద్దులమడలో వైద్యశిబిరం నిర్వహించారు.38 మందికి జ్వరనిర్ధారణ పరీక్షలు నిర్వహించగా ఎవరికీ మలేరియా లేదని నిర్ధారణ కాలేదు ఇద్దరికీ సాదారణ జ్వరనికి చికిత్స అందించారు. ఈ సందర్భంగా డా.రాందాస్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు త్రాగే నీరుని కాచి చల్లార్చి తాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవటం వలన దోమలు వృద్ధి చెందకుండా ఉంటాయన్నారు. జ్వరం, తలనొప్పి లక్షణాలు కనిపిస్తే క్షేత్రస్థాయిలో సిబ్బందిని సంప్రదించి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఎస్ఈవో వెంకటేశ్వర్లు,ఎంటిఎస్ విజయరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎన్ఎం చెల్లమ్మ, ఆశా కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

## నూతన ఓసి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి





*ఇల్లందు, మార్చి 1, ప్రజాజ్యోతి:*

సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందు ఏరియా మనుగడ కోసం పూసపల్లి ఓసి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఏఐటియుసి కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్ లు కోరారు. శనివారం ఇల్లందు ఏరియాకు వచ్చినసింగరేణిడైరెక్టర్పి అండ్ పికి ఏఐటియుసి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందు ఏరియాలో నడుస్తున్న జెకె5 ఓసిని నడిపించాలని, నూతన ఓసి పనులను త్వరగతిన పూర్తి చేయాలన్నారు. జెకె 5 ఓసి మూసివేస్తున్నారని ప్రచారం జరుగుతుండడంతో కార్మికులు కొంత ఆందోళనలకు గురవుతున్నారని తెలిపారు. జెకె 5 ఓసిలో పనిచేస్తున్నకార్మికులను ఇతర ఏరియాలకు బదిలీ చేయకుండా ఇక్కడే కొనసాగించాలని కోరారు. అనంతరం సింగరేణి డైరెక్టర్ పి అండ్ పి కొప్పుల వెంకటేశ్వరరావుకు ఏఐటియుసి ప్రతినిధి బృందం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి రాజారాం, పి. యుగేందర్, షేక్ ముస్తఫా, దాట్ల వెంకటేశ్వర్లు, నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, బట్టు రవి, ఐలయ్య, రావూజి, సురేష్ బాబు, మసూద్ అలీ,వెంగళరవి,ప్రసాద్ రెడ్డి,రాకేష్,సామ్యూల్,చిక్కా శ్రీనివాస్,జయరాజ్, పూనెం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరులకు ఘన నివాళి



*టేకులపల్లి, మార్చి 01, ప్రజాజ్యోతి:*

వర్గీకరణ కోసం 30 ఏళ్ల నుంచి పోరాడి ఆదే మార్గంలో అమరులైన మాదిగ అమరవీరులను మననం చేసుకుందామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పొలేపొంగు లక్ష్మణ్ మాదిగ పిలుపునిచ్చారు.శనివారం ఎస్సీ కాలనీలో అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1994 నుండి 2025 వరకు మాదిగ ఉద్యమంలో ఎస్సీ వర్గీకరణ కోసం తమ అమూల్యమైన ప్రాణాలను ఇచ్చి న వారి త్యాగాలను జాతి ఎప్పుడు మర్చిపోదని వారి త్యాగాలు స్మరిస్తూ మాదిగ జాతి బిడ్డల భవిష్యత్తు కోసం వారిచ్చిన త్యాగాలు అమృత్వాన్ని జాతి ఎల్లప్పుడూ వారి స్మరిస్తూ వారి ఆశయ సాధనలో జాతి ముందుకు పోతుందని మృతవీరులు ఎల్లప్పుడూ జాతి మదిలో చిరస్థాయిగా నిలిచిపోతారని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీల ఏ బి సి కాకుండా ఎస్సీలఏబీసీడీ లుగా ఎస్సీ వర్గీకరణ ఎస్సీ 59 కులాలకు న్యాయం జరిగే విధంగా కాంగ్రెస్ గవర్నమెంట్ నిర్ణయం తీసుకోవాలని దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రి నాటి దామోదర సంజీవయ్యమాలనుండి నేటి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేమాల వరకు మాల సామాజిక వర్గానికి జాతీయ కాంగ్రెస్ పార్టీ ఉన్నత స్థాయిలో ఉంచి మాదిగలను చిన్నచూపు చూసిన కాంగ్రెస్ గవర్నమెంట్ మాదిగల కూడా కాంగ్రెస్లో ఉన్నతస్థానంకల్పించాలనిత్వరగావర్గీకరణతెలంగాణలో అమలు చేసిమాదిగమాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలని వారు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ వెంకన్న, జినక ఇస్తారి,జి వెంకన్న, కే శంకర్, పి ప్రసాద్, బి శ్రీను, జె శ్రీకాంత్, జి సావిత్రి తదితరులు పాల్గొన్నారు.